మెరుగైన వైద్యసేవలు అందించాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- సింగరేణి ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

గోదావరిఖని: కార్మిక కుటుంబాలకు సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కార్డియాలజీ విభాగం, క్యాజువాలిటీ విభాగాలను సందర్శించారు. జనరల్ వార్డులను తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఏరియా ఆసుపత్రి ఏసీఎంవో డాక్టర్ కిరణ్‌రాజ్‌కుమార్ ఉన్నారు.

ఎన్టీపీసీ జిల్లా పరిషత్ ఆసుపత్రి సందర్శన

రామగుండం ఎన్టీపీసీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న గణిత కాంప్లెక్స్ ట్రైనింగ్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతీ విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు చదవడం, రాయడం అర్థం చేసుకోవడం, అర్థం చేసుకున్నది వివరించి చెప్పడం తప్పనిసరిగా రావాలన్నారు.



సింగరేణి ఏరియా ఆసుపత్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

బల్దియాను తనిఖీ చేసిన కలెక్టర్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయాన్ని శుక్రవారం సాయంత్రం కలెక్టర్ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్, బర్త్ అండ్ డెత్, రెవెన్యూ విభాగాలతోపాటు ప్రజల నుంచి ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీరించే కౌంటర్‌ను తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో అధికారులతోపాటు కార్యాలయ ఉద్యోగులు లేకపోవడంతో ఆఫీసు బోసిపోయి ఉంది. అందరికీ సెలవులు ఇచ్చారా..? ఎటు వెళ్లారంతా..? అంటూ కలెక్టర్ ఆరా తీశారు. సమాచారం తెలుసుకున్న అధికారులు, సిబ్బంది హుటాహుటిన ఆయా విభాగాలకు పరుగులు పెట్టారు. అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. టీయూఎఫ్ఐడీసీ రూ.100 కోట్ల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్తి పన్ను వసూళ్లు పెంచాలని ఆదేశించారు. ఇన్‌చార్జి కమిషనర్ శివానంద్, ఈఈ రామన్ పాల్గొన్నారు.

బల్దియాలో స్వచ్ఛతాహీ సేవా

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా–2024 కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. గోదావరిఖనిలోని కూరగాయల మార్కెట్లో వర్తకులతో నగర పాలక సంస్థ పర్యవేక్షక సిబ్బంది శుభ్రం చేశారు. అలాగే స్థానిక శారదానగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో కలిసి బల్దియా అధికారులు కాలేజీ ఆవరణం శుభ్రం చేశారు. నగర పాలక సంస్థ సెక్రటరీ రాజు, హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాయత్రీ డిగ్రీ, పీజీ కళాశాలలో..

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని గాయత్రీ డిగ్రీ, పీజీ కాలేజీలో శుక్రవారం పరిసరాలను శుభ్రం చేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో వలంటీర్లు పిచ్చిమొక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ సమద్, ప్రిన్సిపాల్ రవీందర్ పాల్గొన్నారు.



కోల్‌సిటీ: శుభ్రం చేస్తున్న అధికారులు, వ్యాపారులు

పోటీపరీక్షల పుస్తకాల పంపిణీ



బుక్స్ అందజేస్తున్న ప్రసన్న హరికృష్ణకుమార్

సుల్తానాబాద్: నిరుద్యోగులకు అండగా నిలిచి ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్లు వచ్చేలా చేసే వారిని ఆదరించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకుమార్ కోరారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పట్టణంలోని నిరుద్యోగులకు ఉచితంగా పోటీపరీక్షల పుస్తకాలు శుక్రవారం అందజేశారు. తనకు అండగా నిలిచి గెలిపించాలని లెక్చరర్, ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్‌గౌడ్, స్టూడెంట్ జేఏసీ జిల్లా కోకన్వీనర్ సూర శ్యామ్, లయోలా రామ్, నారాయణ, రవీందర్, రాజేశ్, నరేశ్, కమలాకర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

పెద్దపల్లిరూరల్: మున్సిపల్ కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు వెంకటస్వామి, సురేశ్, బొంకూరి సాగర్, అన్వేష్, సతీశ్, రాజయ్య, అంజయ్య, శంకర్, లక్ష్మి, శ్రీనివాస్, ప్రమీల, సుశీల ఉన్నారు.

మంథనిలో ధర్నా

మంథని: తమ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు శుక్రవారం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమకు వినతిపత్రం అందించారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్ మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు ఐదేళ్లుగా సబ్బులు, నూనెలు, దుస్తుల కూలీ డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కార్మికులు చందు, సింగారపు గట్టయ్య, రాజయ్య, కమల, పోషమ్మ ఉన్నారు.

పర్మినెంట్ చేయాలి

సుల్తానాబాద్: మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పాక మహేశ్ కోరారు. మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ అలిమొద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు.



మంథని: ధర్నా చేస్తున్న కార్మికులు

శానిటేషన్ విభాగం కార్మికుల ధర్నా

కోల్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో శానిటేషన్ విభాగం కార్మికులు ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ శివానంద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్పొరేషన్ కార్యదర్శి రాధాకృష్ణ, అధ్యక్షుడు కిషన్ నాయక్, శ్రామిక మహిళా కన్వీనర్ నాగమణి, కోశాధికారి సారయ్య, సత్యం, కిరణ్, శోభన్, విజయ్, శ్రీను, మల్లేశ్ పాల్గొన్నారు.

కరాటే విజేతలకు అభినందనలు

ఓదెల: మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి కరాటే పోటీల్లో శ్రీనిధి, రుచిత, అక్షిత విజేతలుగా నిలిచారు. వీరిని ఎమ్మెల్యే విజయరమణారావు శుక్రవారం అభినందించారు. 14, 15వ తేదీల్లో కరీంనగర్‌లో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో అండర్14లో ధ్యాగేటి శ్రీనిధి గోల్డ్‌మెడల్, అండర్10లో గాదం రుచిత సిల్వర్‌మెడల్, గాజుల అక్షిత తృతీయస్థానంలో నిలిచింది.

బాయమ్మపల్లె మానేరుపై లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేయాలి

ఓదెల: మండలంలోని బాయమ్మపల్లెలో మానేరులో అసంపూర్తిగా మిగిలి ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాలని మాజీ ఉపసర్పంచు గిరాం సాంబమూర్తి కోరారు. ఈ విషయమై ఎలిగేడు మండలంలోని శివుపల్లిలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు గృహంలో శుక్రవారం ఆయనకు వినతిపత్రం అందించారు. పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి ఉన్నారు.

వంటగ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత

రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలోని వంటగ్యాస్ లబ్ధిదారులకు సబ్సిడీ పత్రాలను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ అందజేశారు. డివిజన్ పరిధిలో సుమారు 400 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సబ్సిడీ పత్రాలను అందజేశామన్నారు. స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు ఆర్పీ శ్వేత, రజనీ, రఫియా, రాగజ్యోతి ఉన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలి

పెద్దపల్లిరూరల్: ఎస్సీ సబ్‌ప్లాన్ చట్టం అమలుతో పాటు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పెండింగ్‌లో ఉన్న రుణాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు. నాయకులు రాజారత్నం, మద్దెల దినేశ్, రమ, రాజయ్య, తిరుమల, మానస్‌కుమార్, ఉదయ్, రమేశ్ ఉన్నారు.

మహిళల రక్షణ కోసం షీటీం

జ్యోతినగర్: మహిళల రక్షణ కోసం షీటీంలు విధులు నిర్వహిస్తున్నాయని ఎన్టీపీసీ ఎస్సై కె.సతీశ్, ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్, షీటీం ఇన్‌చార్జి ఏఎస్సై మల్లయ్య అన్నారు. ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని సచ్‌దేవ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో శుక్రవారం పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే 6303923700 నంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. షీటీం సిబ్బంది ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **కళాకారులకు సన్మానం**

మంథని: యావత్ తెలుగు జాతి గర్వించదగ్గ మహానీయుడు అక్కినేని నాగేశ్వర్‌రావు అని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి అన్నారు. అక్కినేని శత జయంతి వేడుకలను గౌతమి కళావళి ఆధ్వర్యంలో శుక్రవారం మంథనిలో నిర్వహించారు. కళాకారులను సత్కరించి జ్ఞాపికలు అందించారు.

● **మరో పోరాటానికి సిద్ధం కావాలి**

గోదావరిఖని: కాంట్రాక్టు కార్మికుల హక్కుల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని సీఐటీయూ నాయకులు ఉల్లి మొగిలి పిలుపునిచ్చారు. ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3 స్టోర్స్‌లో శుక్రవారం కరపత్రాలు విడుదల చేశారు. 23, 24, 25వ తేదీల్లో జీఎం ఆఫీస్, 28న కలెక్టరేట్, 30న నిర్వహించే చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని కోరారు.

● **దరఖాస్తులు ఆహ్వానం**

ధర్మారం: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల కోసం తాత్కాలిక పద్ధతిన భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్‌కుమార్ తెలిపారు. పీజీటీ తెలుగు రెండు, టీజీటీ తెలుగు ఒకటి, పీజీటీ ఇంగ్లిష్ ఒకటి, టీజీటీ హిందీ ఒకటి, పీజీటీ పొలిటికల్ సైన్స్ ఒక పోస్టు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన వివరించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 23న జరిగే డెమో ఇంటర్వ్యూకు ధృవపత్రాలతో హాజరు కావాలని ఆయన సూచించారు.

● **ట్రాఫిక్ సిగ్నల్స్ వినియోగంలోకి తేవాలి**

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్, ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లోని ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్లను వినియోగంలోకి తీసుకురావాలని సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.రామాచారి ఒక ప్రకటనలో సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. కొన్నిరోజుల నుంచి ట్రాఫిక్ సిగ్నల్స్ వెలగకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆదివారం వారసంత రోజు ప్రజలు రోడ్డు దాటాలంటే భయపడుతున్నారు. సంబంధిత అధికారులు ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్లను వినియోగంలోకి తీసుకురావాలని

● **రైతు ధర్నా విజయవంతం చేయాలి**

పాలకుర్తి: మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు కౌశికహరి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న రైతుధర్నాలో అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండల అధికారప్రతినిధి ముల్కల కొమురయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఈసాల తక్కళ్ళపల్లి గ్రామ ఇండియన్ బ్యాంక్ వద్ద పలువురు రైతులతో కలిసి ఆయన మాట్లాడారు.

● **క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన**

పాలకుర్తి: మండలంలోని కుక్కలగూడూర్ గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ పర్యటించి క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరిగిన నేపథ్యంలో పత్తిలో రసంపీల్చే పురుగు ఉధృతి పెరిగిందని, అక్కడక్కడా మెగ్నీషియం లోపం కనిపిస్తుందన్నారు. వీటి నివారణకు వేప సంబంధిత పురుగు మందులు పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి యోజన, రైతులు నలిమెల సత్తయ్య, బోడకుంట సత్తయ్య, బొడ్డు రాయమల్లు, బండ్ల సంపత్, రాకేశ్ పాల్గొన్నారు.

● **కాంగ్రెస్ నాయకుడి మృతికి సంతాపం**

పాలకుర్తి: కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని రజ్వీకాలనీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ ఇబ్రహీం మృతికి సంతాపకంగా శుక్రవారం బసంత్‌నగర్ బస్టాండ్ వద్ద వ్యాపార, వాణిజ్య సంస్థల నిర్వాహకులు తమ షాపులను మూసివేసి స్వచ్ఛందంగా బంద్ పాటించారు. అతని మరణంపై వ్యాపారస్తులు సంతాపం తెలిపారు.

● **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం**

కమాన్‌పూర్: మండలంలో శనివారం కమాన్‌పూర్, రొంపికుంట విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 9గంటల నుంచి 11 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాజేంద్రకుమార్ తెలిపారు.

● **కోడిపిల్లల పెంపకంతో స్వయం ఉపాధి**

రామగుండం: కోడిపిల్లల పెంపకంతో స్వశక్తి సంఘాల మహిళలు స్వయం ఉపాధి పొందొచ్చని ఐకేపీ ఏపీఎం సంది నర్సమ్మ అన్నారు. అంతర్గాం మండల పరిధిలోని మహిళా సంఘాల సభ్యులకు శుక్రవారం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా బ్యాక్‌యాడ్ పౌల్ట్రీ కింద బ్యాంకు రుణాలు పొందిన 36మందికి కోడిపిల్లలు పంపిణీ చేశారు.

● **యువకుడి మృతి.. మీర్జంపేటలో విషాదం**

కాల్వశ్రీరాంపూర్: కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మర్రివానిపల్లెలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మండల సురేశ్(30) చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో మృతుడి స్వగ్రామం కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జంపేటలో విషాదం చోటు చేసుకుంది. మృతుడికి తల్లి లింగమ్మ, భార్య అంజలి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ అంత్యక్రియల కోసం రూ.3వేలు, గ్రామస్తులు విరాళాలు సేకరించి మీర్జంపేటలో అంత్యక్రియలు జరిపించారు.

● **ఎన్‌సీసీ కేడెట్‌కు రజత పతకం**

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన ఎన్‌సీసీ విద్యార్థి గుండ ప్రణయ్ ఇటీవల జరిగిన ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంపులో షాట్‌పుట్ విభాగంలో రజత పతకం సాధించారు. శుక్రవారం కాలేజీలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రణయ్‌ను ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య, అధ్యాపకులు సత్కరించారు.

● **ఇసుక లారీలు నిలిపి.. పరారైన డ్రైవర్లు**

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శాస్త్రినగర్‌లో లారీ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలను నిలిపి డ్రైవర్లు, క్లీనర్లు పరారైనట్లు స్థానిక లారీ యజమానులు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున లారీ యజమానులు చూసేసరికి కొన్ని లారీలు నిలిపి పారిపోగా కొద్ది దూరంలో మరికొన్ని లారీలు ఉంచి వెళ్లినట్లు వారు పేర్కొన్నారు.

క్లుప్తంగా

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



పనులను పరిశీలిస్తున్న అధికారి ఆదిరెడ్డి

కమాన్‌పూర్: మండలంలోని పేరపల్లిలో స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా జరుగుతున్న పారిశుధ్య పనులను మండల ప్రత్యేక అధికారి దోమ ఆదిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఎంపీడీవో లలిత ఉన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థి సీహెచ్ వరుణ్‌కుమార్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం కోటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21 నుంచి 23 వరకు సిరిసిల్ల పట్టణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో వరుణ్‌కుమార్ పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, పీఈటీ, తల్లిదండ్రులు, విద్యార్థులు విద్యార్థికి అభినందనలు తెలిపారు.

శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముత్తారం: ఇంటింటికీ ఇంటర్నెట్ కల్పించడానికి రాష్ట్రంలోనే పైలట్ ప్రాజెక్టు కింద మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటానికి శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం, మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి, సింగిల్‌విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, నాయకులు బియ్యని శివకుమార్, బక్కతట్ల వినీత్, మండల రవీందర్, లక్కం ప్రభాకర్, గోస్కుల రమేశ్, నాంసాని సదయ్య, బర్ల రాజు, గాదం శ్రీను, దాసరి చంద్రమౌళి, కోల విజయ్, మధుకర్ పాల్గొన్నారు.

శానిటేషన్ పనుల పరిశీలన



తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జి కమిషనర్ శివానంద్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో శుక్రవారం ఇన్‌చార్జి కమిషనర్ శివానంద్ పర్యటించారు. స్థానిక శారదానగర్, మార్కండేయకాలనీ, గౌతమినగర్, ఎఫ్‌సీఐ రోడ్, బస్టాండ్ కాలనీ తదితర ప్రాంతాల్లో శానిటేషన్ పనితీరును తనిఖీ చేశారు. పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని సిబ్బందిని ఆదేశించారు.

చెట్లకొమ్మల తొలగింపు

ముత్తారం: మండలంలోని పోతారంలో ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లకొమ్మలను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు తొలగించారు. గోదావరిఖని నుంచి గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సుకు చెట్లకొమ్మలు తగలడంతో ఇబ్బంది కలుగుతోందని బస్సు డ్రైవర్ చెప్పడంతో స్వచ్ఛందంగా కొమ్మల తొలిగింపునకు స్థానికులు ముందుకు వచ్చారు. కాంగ్రెస్ నాయకులు చెలుకల జితేందర్‌యాదవ్, నర్ర మల్లయ్య, చెలుకల సుధీర్, సిరారపు నరేశ్, చెలుకల కిషాన్, నరేందర్, నెత్తెట్ల శ్రావణ్, నాంసాని రమేశ్, నర్ర రాజేశ్, వెంకటేశ్వర్లు, బత్తుల సదయ్య, సంగె స్వరూప పాల్గొన్నారు.

విశ్వకర్మయోజన పథకంతో ఉపాధి

పెద్దపల్లిరూరల్: చేతివృత్తుల పనులపై ఆధారపడ్డ వారిలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించి ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్రం రూపొందించిన పీఎం విశ్వకర్మయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశ్వకర్మ యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు నారాయణస్వామి కోరారు. పెద్దపల్లిలో శుక్రవారం పీఎం విశ్వకర్మయోజన పథకం తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని లైవ్ టెలికాస్ట్ ద్వారా అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన అభ్యర్థులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు.

కులగణన మార్చ్‌కు తరలిరండి

పెద్దపల్లిరూరల్: హైదరాబాద్‌లో 25న నిర్వహించనున్న కులగణన మార్చ్‌కు తరలిరావాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ కోరారు. పెద్దపల్లిలో శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు.



సుల్తానాబాద్‌రూరల్: కొన్నిరోజుల క్రితం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు సుల్తానాబాద్ మండలం గ్రామాల్లోని రోడ్లు నీటి వరదకు గురై ప్రమాదకరంగా మారాయి. నీరుకుల్లలో రంగనాయకస్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు, కదంబాపూర్, తొగర్రాయి తదితర గ్రామాలకు ఉన్న లింకు రోడ్లు వరద నీటికి దెబ్బతిన్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు రోడ్లను పరిశీలించి మరమ్మతు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మా ఫోన్ నంబర్ : 98499 71500

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సింగరేణి వార్తలు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ: ఇంటితో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్జీ–2ఏరియా నోడల్ అధికారి, అఫిషియేటింగ్ ఎస్‌వోటూ జీఎం సంతోష్‌కుమార్ అన్నారు. ఈనెల 16 నుంచి వచ్చే నెల అక్టోబర్ 31 వరకు స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన శుక్రవారం ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ వారసంతలో సింగరేణి అధికారులతో కలిసి చెత్త ఊడ్చి శుభ్రం చేశారు. ఆయన మాట్లాడుతూ కార్యాలయాలు, కార్మికుల పని స్థలాల్లో పరసరాల పరిశుభ్రత, కాలనీ సుందరీకరణ కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఏరియా ఇంజినీర్ నరసింహారావు, పర్యావరణ అధికారి సురేశ్‌బాబు, ఈఈ సివిల్ వినయ్‌సాగర్, ప్రతాపగిరి రాజు, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, వేణుగోపాల్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.



శుభ్రం చేస్తున్న సింగరేణి అధికారులు

కారుణ్య నియామక పత్రాలు అందజేత

రామగిరి: సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరమని ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్‌రావు అన్నారు. ఆర్జీ–3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మెడికల్ ఇన్వాలిడేషన్, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించి 9మంది కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులను శుక్రవారం అందజేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ సీనియర్ ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకొని భవిష్యత్‌లో మరెన్నో పదవులు పొందాలని, అలాగే సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వరరావు, పర్సనల్ మేనేజర్ బి.సుదర్శనం, సీనియర్ పీవో పి.రాజేశం, జూనియర్ అసిస్టెంట్ క్రాంతి కిరణ్ పాల్గొన్నారు.



నియామక పత్రం అందిస్తున్న జీఎం సుధాకర్‌రావు

పర్యావరణ పరిశుభ్రత ప్రతిజ్ఞ

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని జీఎం కార్యాలయం ఆవరణలో పర్యావరణ ప్రతిజ్ఞ శుక్రవారం నిర్వహించారు. కోల్‌మినిస్ట్రీ ఆదేశాల మేరకు ఈనెల 16 నుంచి 30 వరకు, అక్టోబర్ 2 నుంచి 31వరకు పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పనిస్థలాల్లో పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవడం, కాలనీల సుందరీకరణ మొదలైన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, అధికారుల ఆంజనేయప్రసాద్, ఆంజనేయులు, మోహన్‌రావు, సారంగపాణి, హనుమంతరావు, శ్రావణ్ పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

యూనియన్ కృషితోనే లాభాల వాటా

గోదావరిఖని: తమ యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ కృషితోనే కార్మికులకు లాభాల వాటా, కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేల బోనస్ ప్రకటించారని ఐఎన్‌టీయూసీ నేత నర్సింహారెడ్డి అన్నారు. జీడీకే–5 ఓసీపీలో శుక్రవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంత అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం తమ యూనియన్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. నాయకులు సదానందం, లక్ష్మీపతిగౌడ్, గడ్డం కృష్ణ, పోతరవేన సమ్మయ్య, బేబీ శ్రీనివాస్, గండ్ర దామోదర్‌రావు, మండ రమేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

విజిలెన్స్ పెండింగ్ కేసులు పరిష్కరించాలి

గోదావరిఖని: సింగరేణిలో విజిలెన్స్ విచారణ పేరుతో పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల డిపెండెంట్ల ఉద్యోగాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ బాధితులు కోరారు. ఆర్జీ–1 జీఎం కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించి జీఎం లలిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వన్‌టైం సెటిల్‌మెంట్ కింద అందరికీ న్యాయం చేయాలని విన్నవించారు. సకాలంలో సింగరేణి ఉద్యోగం రాక, ఎలాంటి ఉపాధి మార్గం లేక తాము ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారంగా మారుతోందని వాపోయారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు, తోట నరహరిరావు, మెండె శ్రీనివాస్ ఆసరి మహేశ్, సానం రవి, పి.శ్రీనివాస్, పి.సమ్మయ్య, ఐఎఫ్‌టీయూ నాయకులు నరేశ్, డిపెండెంట్లు శ్రావణ్‌గౌడ్ పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

వరిలో ఎండుతెగులు గుర్తింపు

రామగుండం: అంతర్గాం మండల పరిధి వివిధ గ్రామాల్లో శుక్రవారం వ్యవసాయాధికారులు వరి పొలాలను పరిశీలించారు. వరి పొలాలకు బ్యాక్టీరియా ఎండు తెగులు లక్షణాలను గుర్తించినట్లు మండల వ్యవసాయాధికారి కె.సతీశ్, విస్తీర్ణాధికారి రమేశ్ పేర్కొన్నారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పెద్దపల్లి : కె.తిరుపతి, ACO - 7997958206
పెద్దపల్లి : ఎం.మహేందర్, SR - 9573331940
మంథని : రాజేశ్ - 9676603963
రామగుండం : ప్రశాంత్ - 9652397696
టోల్ ఫ్రీ నం. : 1800 425 9899

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెద్దపల్లి జిల్లా :
✆ 9951602934
Office mail : knrjagati@gmail.com